మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీలు సుధీర్‌బాబు, అవినాశ్ మహంతి

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడండి

సిబ్బందికి రాచకొండ, సైబరాబాద్ సీపీల సూచన

సిటీబ్యూరో, సెప్టెంబర్ 1(నమస్తే తెలంగాణ): భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాశ్ మహంతి సూచించారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సచివాలయం నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇద్దరు సీపీలు రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు, ఏర్పాట్లు, ప్రమాదాలను నివారించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జోనల్ డీసీపీలు, ఏసీపీలు ఇతర అధికారులకు సూచనలు చేశారు. ఆయా శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లోకి ప్రజలు వెళ్లకుండా కట్టడి చేయాలని, రోడ్లన్నీ జలమయం కావడంతో మ్యాన్ హోల్స్‌ను తెరవొద్దని, ఒక వేళ తెరిచినా అక్కడ సూచిక బోర్డును తప్పని సరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాచకొండ ఎస్బీ డీసీపీ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో దొంగలు పడి.. బంగారు నగలు చోరీ

బండ్లగూడ, సెప్టెంబర్ 1: పట్టపగలే ఇంట్లో దొంగలు పడి బంగారు నగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. హైదర్‌గూడ గుమ్మకొండ కాలనీలో నివాసముంటున్న ధనుంజయ్‌గౌడ్ గతనెల 19న పూజ నిమిత్తం 12 తులాల బంగారు నగలు, కొన్ని వెండి వస్తువులను టిఫిన్ బాక్స్‌లో పెట్టి, పూజ గదిలో ఉంచాడు. ఆగస్టు 28న టిఫిన్ బాక్స్ తెరిచి చూడగా.. అందులో దాచిన బంగారు నగలు కనిపించలేదు. బాక్స్‌లో ఉన్న వెండి వస్తువులు ఉన్నాయి. దుండగులు బంగారు నగలు మాత్రమే ఎత్తుకెళ్లారు. కంగుతిన్న బాధితుడు ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TRAINING

★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044.
NT-332526

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-332623

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618.
NT-333108

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899.
NT-333101

PLOT FOR SALE

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142.
NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027.
NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299.
NT-339550

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567.
NT-336704

★రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని మస్కతి వెనుక 189 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సాగర్ హైవే నుండి జస్ట్ 1 కిలోమీటర్. Ph: 9703084403.
NT-331731

★ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566.
NT-336711

PLOT FOR SALE

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫార్మ్‌ల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785.
NT-331727

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322.
NT-336701

FARM HOUSE FOR SALE

★DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859.
NT-339543

WANTED

jobs Apply Now!

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777.
NT-336703

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709.
NT-336708

★RTC 'X' రోడ్స్, గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో వంటమాస్టర్‌గా, స్వీపర్‌గా స్త్రీలు /పురుషులు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9292101119.
NT-331676

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9908305232.
NT-333110

LOST

★I, THOGITI SATYANARAYANA, S/o. THOGITI BRAMAIAH, R/o. H.No. 3-5-77/6/A, R.T.C. Colony, LB. Nagar, Saroornagar, R.R Dist, lost my Original Sale Deed Doc. No. 5410/1986, Dt:16-10-1986, while I was proceeding from L.B. NAGAR to NTR NAGAR, on 22-08-2024. It was not traced out in spite of my best efforts put in. Finder may Ph: 9849590107.
NT-332597

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 40-246/1, 1వ అంతస్తు, కృష్ణానగర్, లేక్ వ్యూ, సంజీవ్ రెడ్డి నగర్, హైదరాబాద్-38.
Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
ఎల్బీనగర్, వనస్థలిపురం : 9182777209
ఎర్రగడ్డ, పెద్దపల్లి : 9182777126
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777806
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఎఫ్ఎం తరహాలో..

సిటీ పోలీస్ కమ్యూనిటీ రేడియో

సైబర్‌నేరాలపై అవగాహన, ట్రాఫిక్ అలర్ట్స్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 1 (నమస్తే తెలంగాణ): పెరుగుతున్న సైబర్‌నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ అలర్ట్స్‌ను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేందుకు హైదరాబాద్ పోలీసులు కమ్యూనిటీ రేడియోను ప్రారంభించనున్నారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్‌సీ)తో కలిసి ప్రారంభించే ఈ రేడియో.. ఎఫ్ఎం రేడియో తరహాలోనే పనిచేస్తుంది. ఇప్పటికే కర్ణాటక, గుజరాత్‌లోని జైళ్ల శాఖతో పాటు జమ్మూ కశ్మీర్‌లో ఆర్మీ అధికారులు ప్రత్యేకంగా రేడియోలను నిర్వహిస్తున్నారు. మీడియా రంగంలో ఎఫ్ఎం రేడియో నేడు తనదైన స్థానాన్ని కలిగి ఉంది. ఇక సిటీ పోలీసులు కూడా గుడ్ మార్నింగ్ హైదరాబాద్.. అంటూ ప్రజల్లోకి రేడియో ద్వారా వెళ్లనున్నారు. ఇప్పటి వరకు ఎఫ్ఎం రేడియోలలో ట్రాఫిక్ అలర్ట్స్‌ను ప్రకటిస్తున్నారు. తామే ఒక రేడియోను నిర్వహించడంతో ప్రస్తుతం పెరుగుతున్న సైబర్‌నేరాలను అడ్డుకోవచ్చనే ప్రధానమైన లక్ష్యంతో పోలీసులు ఈ రేడియోను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ రేడియో ద్వారా భోనాలు, వినాయక నవరాత్రి ఉత్సవాలు, ఇతర ప్రధానమైన ర్యాలీలు, సభలతో పాటు సున్నితమైన అంశాలలోనూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయనున్నారు. దీనికి తోడు ట్రాఫిక్ సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఎప్పటికప్పుడు వాహనదారులకు చేరవేయనున్నారు. ప్రస్తుతం సైతం ఎఫ్ఎం రేడియో ద్వారా అలర్ట్స్ ప్రకటనలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు.. సొంత రేడియో ఉండటం వల్ల మరింత వేగంగా ప్రజలకు సమాచారం ఇవ్వవచ్చని భావిస్తున్నారు. అయితే, సాధారణ ఎఫ్ఎం రేడియో మాదిరిగానే పోలీసులు కూడా ఈ రేడియోను నిర్వహిస్తారు. వినోద కార్యక్రమాలు, సంగీతం, ఇతర కార్యక్రమాలన్నీ ఉంటాయి. ప్రకటనల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసే విషయాలను ప్రకటిస్తుంటారు. ఇటీవల హెచ్‌సీఎస్‌సీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఈ రేడియోను త్వరలో ప్రారంభించే విషయాన్ని వెల్లడించారు. నగర పోలీసుల ఆధ్వర్యంలో అందుబాటులోకి వస్తున్న ఈ రేడియో ప్రజలను ఆకట్టుకునే విధంగా ఉండాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఏదో రేడియో తెచ్చాం.. మన పని అయిపోయిందని కాకుండా.. ఆ రేడియో ద్వారా సైబర్‌క్రైమ్ వంటి నేరాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరముంటుందని అధికారులు చర్చించుకుంటున్నారు. అత్యాశకు పోయి చాలా మంది సైబర్‌నేరగాళ్ల చేతికి చిక్కి.. ఆర్థికంగా నష్టపోతున్నారు. ఎఫ్ఎం రేడియో ద్వారా ఇలాంటి వారిని అప్రమత్తం చేసే అవకాశం కూడా ఉంటుందని పోలీసు అధికారులు భావిస్తున్నారు.

టానిక్ వైన్స్ సీజ్

ముగిసిన లైసెన్స్ గడువు.. పునరుద్ధరణ దరఖాస్తు తిరస్కరణ

టానిక్ వైన్స్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 1: జూబ్లీహిల్స్‌లోని టానిక్ వైన్స్‌ను ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదివారం మూసివేశారు. ఆగస్టు 31తో ఈ వైన్స్ లైసెన్స్ గడువు ముగిసింది. అయితే, లైసెన్స్ పునరుద్ధరణకు చేసిన దరఖాస్తును ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ తిరస్కరించడంతో సంబంధిత వైన్స్ మూసివేత అనివార్యమైంది. ఈ మేరకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కేఏబీ శాస్త్రి, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్టేషన్ హౌస్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు సమక్షంలో అధికారుల స్టాక్‌ను లెక్కించి వైన్స్‌ను సీజ్ చేశారు. ఈ వైన్స్‌లో రూ.1.50 కోట్లకు పైగా విలువైన మద్యం నిల్వ ఉండవచ్చని అధికారులు అంచనా వేశారు. ఆయా మద్యం నిల్వలను ఇతర షాపులకు తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు. గతంలో ఈ వైన్స్‌పై నమోదైన కేసులతో ఈ మూసివేత చర్యకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

భార్యకు కల్లు తాగించి..

హత్య చేసిన భర్త

మృతి చెందిన దస్లీ (ఫైల్)

సైదాబాద్, సెప్టెంబర్ 1: పరాయి మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న భర్తను నిలదీయడంతో.. పథకం ప్రకారం భార్యకు కల్లు తాగించి హత్య చేశాడు. ఈ ఘటన శనివారం రాత్రి సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరేణి కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని ఘాన్సీరాం తండాకు చెందిన కిషన్ (50), దస్లీ (45) దంపతులు. వీరికి ముగ్గురు సంతానం. ఇద్దరు కూతుళ్లు. ఒక కుమారుడు. ఇద్దరు కూతుళ్ల పెండ్లీలయ్యాయి. జీవనోపాధి కోసం నగరానికి వచ్చి ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీ గుడిసెల్లో ఉంటున్నారు. కిషన్ ఆటో డ్రైవర్. దస్లీ కూలీ. శనివారం ఆటో నడపడానికి వెళ్లిన కిషన్.. తాటి కల్లు తేవడంతో ఇద్దరు కలిసి తాగారు. అనంతరం కిషన్‌కు మరో మహిళతో ఉన్న వివాహేతర సంబంధంపై భార్య ప్రశ్నించి నిలదీసింది. ఈ విషయంలో భార్యాభర్తలిద్దరూ గొడవపడ్డారు. దస్లీ కల్లు తాగిన మత్తులో నిద్రలోకి జారుకోగానే.. ఆమె ముఖంపై దిండు పెట్టి అదిమిపట్టి పథకం ప్రకారం హత్య చేశాడు. ఇంటి వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న కిషన్‌ను చూసిన స్థానికులు నిలదీయడంతో అక్కడి నుంచి పరుగు పెట్టాడు. అనుమానంతో స్థానికులు వెంబడించి పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం సైదాబాద్ పోలీసులకు సమాచార మిచ్చి అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కిషన్‌ను అరెస్టు చేసినట్టు కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్సై సాయికృష్ణ తెలిపారు.

బిగ్‌టీవీ రిపోర్టర్ ఫయాజ్ రిమాండ్

- గతంలో పలు చానళ్లలో అవినీతి ఆరోపణలతో తొలగింపు
- బిగ్‌టీవీతోపాటు, సొంత యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేసి బెదిరింపులు, వసూళ్లు
- ఫయాజ్, అతడి అనుచరులను అరెస్ట్ చేసిన కొత్తూరు పోలీసులు

ఫయాజ్, అతడి అనుచరులను రిమాండ్‌కు తరలిస్తున్న కొత్తూరు పోలీసులు

కొత్తూరు, సెప్టెంబర్ 1 : బిగ్‌టీవీ రిపోర్టర్ మునవర్ ఫయాజ్‌ను కొత్తూరు పోలీసులు ఆదివారం రిమాండ్‌కు తరలించారు. కొత్తూరు సీఐ నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన ఫయాజ్ మునావర్ గతంలో పలు చానళ్లలో పని చేశాడు. నేను రిపోర్టర్‌ను.. అని చెప్పి జేపీ దర్గాలో కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్, వ్యాపారులు, పలు కంపెనీలు, పాఠశాలల యాజమాన్యాల వద్దకు వెళ్లి నెలవారీ వసూళ్లకు పాల్పడేవాడు. అతడి అవినీతిపై ఆయా చానళ్ల యాజమాన్యాలకు ఫిర్యాదులు అందడంతో అతడిని విధుల నుంచి తొలగించారు. ఆ తర్వాత బిగ్ టీవీతో పాటు, సొంతంగా యూ ట్యూబ్ చానల్‌ను ఏర్పాటు చేసుకొని ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన మీర్జా షౌకత్, సదాక్ అలియాస్ ఎంపీ సాధిక్, ఎండీ జమీల్ అన్సారీ, ఎండీ అఖిల్ అన్సారీ మరికొంత మందితో కలిసి బృందాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. వారితో దౌర్జన్యాలకు పాల్పడుతూ వసూళ్లు కొనసాగిస్తున్నాడు. జేపీ దర్గా సబ్ కాంట్రాక్టర్లు హబీబ్, సయ్యద్ రఫీక్, నవాజ్, సయ్యద్ మహమూద్, సయ్యద్ అజ్మత్, అజ్మత్ వద్ద నుంచి ప్రతినెలా రూ.10వేలు, రూ. 20 వేలు వసూలు చేశాడు. అనంతరం ఏక మొత్తంలో రూ. 5 లక్షలు డిమాండ్ చేయడంతో సబ్ కాంట్రాక్టర్లు ఒప్పుకోలేదు. ఆగస్టు 30న వారిని కట్టెలు, చెక్కలు, చాకుల, బజ్జీలు చేసే గంటెలతో కొట్టి గాయపరిచారు. దీంతో రఫిక్ కొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన సీఐ నరసింహారావు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆగస్టు 31 సాయంత్రం నిందితులు తిమ్మాపూర్ బస్టాప్‌లో తారసపడ్డారు. ఫయాజ్, అతడి తండ్రి ఎండీ సయ్యద్, జమీల్ అన్సారీ, అఖిల్ అన్సారీలను ఆదివారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

కారులో మద్యం సేవిస్తున్నారంటూ..

బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన పోలీసులు
బాధితుడి చేయి విరగొట్టి.. లంచం తీసుకుని వదిలేశారు

వెంగళరావునగర్, సెప్టెంబర్ 1: కారులో కూర్చొని మద్యం సేవిస్తున్నారనే నెపంతో పోలీసులు దాష్టికానికి పాల్పడ్డారు. ఠాణాకు తరలించి.. లంచం డబ్బు వసూలు చేసి వదిలేశారు. ఇటీవల మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో స్పా సెంటర్ నుంచి మామూళ్లు వసూలు చేస్తూ.. కామ కోరికలు తీర్చుకుంటున్న ముగ్గురు కానిస్టేబుళ్లు సస్పెండ్ అయ్యారన్న వార్త తెలుసుకున్న బాధితుడు.. గతంలో తనకు జరిగిన అన్యాయంపై మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. సస్పెన్షన్‌కు గురైన కానిస్టేబుల్ నవీన్‌తో పాటు ఎస్పీఓ రామకృష్ణపై కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. కమలాపురి కాలనీకు చెందిన జువ్వల రాజు కన్‌స్ట్రక్షన్ వ్యాపారి. గత జూన్ నెల 14న తన స్నేహితులు తేజ, దివాకర్ రెడ్డితో కలిసి మోతీనగర్‌లో జరిగిన ఓ బర్త్ డే పార్టీకి వెళ్లారు. తిరిగి రాత్రి 11.30 సమయంలో కారులో ఇంటికి బయలుదేరారు. కారును జవహర్‌నగర్ వద్ద ఆపారు. నీళ్ల బాటిల్ తెచ్చుకోవడానికి అతడి స్నేహితుడు వెళ్లాడు. అంతలో ఓ పోలీసు పెట్రోలింగ్ కారు అక్కడికి వచ్చి ఆగింది. మీరు కారులో మద్యం సేవిస్తునారు.. పదండి పోలీస్ స్టేషన్‌కు.. అంటూ గదమయించారు. రాజుతో దుర్భాషలాడిన కానిస్టేబుల్ నవీన్, ఎస్పీఓ రామకృష్ణ చేయి చేసుకున్నారు. బాధితుడిని కొట్టడంతో కింద పడిపోగా.. అతడి కడుపులో బూటు కాళ్లతో బలంగా తన్నారు. అనంతరం అతడి స్నేహితులను మధురానగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి.. రూ.1,000 లంచం తీసుకుని వదిలిపెట్టారు. స్థానికుల సాయంతో రాజు దవాఖానలో చేరి, వైద్యం అనంతరం ఇంటికి వెళ్లిపోయాడు. దాడికి పాల్పడిన పోలీసులపై పీఎస్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరుగదని భావించిన రాజు.. ఫిర్యాదు చేయలేదు. అయితే, ఇటీవల ముగ్గురు కానిస్టేబుళ్లు సస్పెండ్ అయ్యారని తెలుసుకున్న రాజు.. తనకు కూడా న్యాయం జరుగుతుందనే నమ్మకంతో శనివారం ఫిర్యాదు చేశాడు. దీంతో కానిస్టేబుల్ నవీన్‌తో పాటు ఎస్పీఓ రామకృష్ణపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కానిస్టేబుల్ నవీన్‌ను సస్పెండ్ చేసి, ఎస్పీఓ రామకృష్ణను విధుల నుంచి తొలిగించారు.

విద్యార్థినులకు అండగా ఉంటాం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

విద్యార్థినులు భోజనం చేస్తుండగా, వారితో కూర్చొని మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 1: పాలమాకుల కస్తుర్బాగాంధీ హాస్టల్ విద్యార్థినులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. మండలంలోని పాలమాకుల కస్తుర్బాగాంధీ హాస్టల్‌ను స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి ఆయన ఆదివారం సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారికి మౌలిక వసతులు అందుతున్నాయా? లేదా..? అని ఆరా తీశారు. విద్యార్థినులతో దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామన్నారు. మరోసారి ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థినులు భోజనం చేస్తుండగా వారికి వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. వారితోపాటు డైనింగ్ హాల్‌లో కూర్చొని ధైర్యం చెప్పారు. మీకు ఎలాంటి ఇబ్బందులొచ్చినా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు విద్యతోపాటు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గురుకులాన్ని సందర్శించిన వారిలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ తన్వీరాజు, చంద్రారెడ్డి, రాజు, రవీందర్ తదిరులు ఉన్నారు.

హైదరాబాద్‌లో క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ ప్రారంభం

సమావేశంలో పాల్గొన్న క్లారిటీ బెనిఫిట్ సీఈఓ బిల్ కాటుజీ

కొండాపూర్, సెప్టెంబర్ 1: అమెరికాలో ఉద్యోగుల ప్రయోజనాలు అందించే క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ హైదరాబాద్‌లో తమ శాఖను ప్రారంభిస్తున్నట్లు క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ ఫౌండర్, సీఈఓ బిల్ కాటుజీ తెలిపారు. ఆదివారం మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నగరంలో ఎన్నోబుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉన్న సాంకేతిక బృందంతో కలిసి నగరంలో భారతీయ అనుబంధ సంస్థను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అమెరికాలో ఉద్యోగుల ప్రయోజనాల కోసం కృషి చేస్తున్న క్లారిటీ బెనిఫిట్, భవిష్యత్తులో తమ సేవలను మరింత వేగవంతం చేస్తుందన్నారు. ఉద్యోగుల సంఖ్యను ప్రస్తుతం ఉన్నదానికంటే నాలుగు రెట్లు పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.

మైనర్ డ్రైవింగ్.. మహిళకు గాయాలు

వనస్థలిపురం, సెప్టెంబర్ 1: ఓ బాలుడు కారు డ్రైవింగ్ చేసి.. నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ఢీకొట్టాడు. దీంతో ఆ మహిళకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హయత్‌నగర్ నివాసి సోని వనస్థలిపురంలోని పలు ఇండ్లలో పనిచేస్తున్నది. ఆదివారం ఉదయం పనులకు వచ్చిన సోనీ.. ఎన్జీవోస్ కాలనీ వివేకానంద పార్కు వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్తోంది. అదే సమయంలో ఓ బాలుడు కారును వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ దూసుకొచ్చి సోనీని ఢీకొట్టాడు. దీంతో ఆమె తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మైనర్‌కు కారు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

రూ.73.493 నగదు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం

కందుకూరు, సెప్టెంబర్ 1: పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన కందుకూరు పోలీసులు.. వారి వద్ద నుంచి రూ.73.493 నగదు, 9 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సైదులు కథనం ప్రకారం.. మండలం పరిధిలోని పెద్దమ్మ తండా పరిధిలో కొందరు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. ఈ మేరకు అక్కడికి వెళ్లిన పోలీసులు గాదె మల్లయ్య పశువుల కొట్టంలో పేకాట ఆడుతున్న పలువురిని అరెస్టు చేసి వివరాలు సేకరించారు. మహేశ్వరం గ్రామానికి చెందిన పోల్కం శ్రీశైలం, పుట్లగారి దశరథ, పోల్కం రమేశ్, ఆకుల మోహన్, పోల్కం మల్లేశ్, జెల్ల రమేశ్, చేగూరి శ్రీను, దన్నారం గ్రామానికి చెందిన అంబోతు శ్రీనివాస్, ఈసరి శ్రీనివాస్ పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. తొమ్మిది మంద